విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : రెడ్ క్రాస్ సేవలు గ్రామాల స్థాయి వరకు విస్తరించడంం పట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హర్షిత తగ్గ విషయం అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో బుధవారం బందరు మండలం, చిన్నాపురం గ్రామంలో జడ్పీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి పొందిన సంస్థ అన్నారు. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర గవర్నర్ అధ్యక్షులుగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా యాక్టివ్ మన రాష్ట్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు అందిస్తున్నదన్నారు. రెడ్ క్రాస్ తన సేవలు గ్రామాల స్థాయికి విస్తరిస్తూ రెడ్ క్రాస్ జిల్లాశాఖ అధ్వర్యంలో ఈ రోజు చిన్నాపురంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు హర్షించదగినదన్నారు. గ్రామీణుల ఆరోగ్య పరిస్థితులు సర్వే చేయుటకు గాను ఉచిత వైద్య శిబిరాలు ఉపకరిస్తాయని, వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడటానికి దోహదం చేస్తాయన్నారు. డయాబెటీస్, హృద్రోగ, కేన్సర్, డెంటల్, కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, స్త్రీల ఆరోగ్య సమస్యలపై వైద్యులు పరీక్షించి.అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బి.వి.ఎస్.కుమార్, జిల్లా చైర్మన్ తోట బాలాజీ, ఆర్డీఓ ఐ.కిషోర్, జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వి. శేషగిరిరావు, జిల్లా కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, జిల్లా ట్రెజరర్ కొండపల్లి రాంబాలాజీ, మొవ్వ రెడ్ క్రాస్ శాఖ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జర్నలిస్టు డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్గా మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఉందని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. మచిలీపట్నం జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం జిల్లాపరిషత్ సమావేశపు హాల్లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జర్నలిస్టులకు డైరీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఆధునిక ప్రభుత్వాల కార్యకలాపాలు నిర్వహించే శాసన, కార్యనిర్వహణ, న్యాయ విభాగాలకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎందుకంటే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో గణనీయమైనదన్నారు. మీడియా పాత్ర జిల్లా అభివృద్ధి కలెక్టర్ వివరిస్తూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి బందరు పోర్టు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని. అన్నారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులు 55 శాతం పూర్తి అయ్యాయన్నారు. మచిలీపట్నంలో మెడికల్ కళాశాల ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, జిల్లాపరిషత్ సిఇఓ జి.శ్రీనివాసరావు, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : విలేకర్లు సమస్యలపై ప్రతి నిత్యం పోరాటం చేయాలని ఏపీయూడబ్ల్యూజే గుడివాడ ప్రెస్క్లబ్ అధ్యక్షుడు గూడపాటి రాజు అన్నారు. బుధవారం స్థానిక జందు సమీపంలోని గుడివాడ ప్రెస్క్లబ్ కార్యాలయంలో పెదపారుపూడి మండల అధ్యక్షునిగా నత్త భూషణ్కుమార్ను మండల విలేకర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పాత శ్యామ్తో కలసి ప్రెస్క్లబ్ అధ్యక్షుడు గూడపాటి రాజు మాట్లాడుతూ పెదపారుపూడి విలేకర్లు ఏకగ్రీవంగా భూషణ్కుమార్ను ఎన్నుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. పాత్రికేయులందరూ ఒకే మాటపై నిలబడి సమస్యల పరిష్కరించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కృష్ణారావు, రామకృష్ణ, సాంబశివరావు, పి.రామకృష్ణ, కాంతారావు, గూడపాటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎస్ఐ మృతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్లో పనిచేస్తున్న ఎస్ఐ మేడిశెట్టి రాంబాబు (59) బుధవారం మృతిచెందాడు. 1983లో కానిస్టేబుల్గా ఎంపికైన రాంబాబు హెడ్ కానిస్టేబుల్గా, ఏఎస్ఐగా జిల్లాలో విధులు నిర్వహించారు. రెండేళ్ల క్రితం ఎస్ఐగా పదోన్నతి పొందిన రాంబాబు అవనిగడ్డ ఎస్బి ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల పిసిఆర్కు బదిలీపై వచ్చారు. బుధవారం 6.30 గంటల సమయంలో రాంబాబుకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు. హుటాహుటీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే రాంబాబు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. రాంబాబు మృతికి జిల్లా ఎస్పీ జాషువా తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రాంబాబు కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. దానితోపాటు దహన సంస్కారాలకు అయ్యే ఖర్చును పోలీసు శాఖ తరపున వెంటనే అందజేయాలని సిబ్బందిని ఎస్పి ఆదేశించారు.

డ్వాక్రా మహిళలకు మొండి చేయి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు ఆధ్వర్యంలో పార్లమెంట్ అంగన్వాడీ డ్వాక్రా మహిళా కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమం బుధవారం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అంగన్వాడీ-డ్వాక్రా మహిళా కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత పాల్గొని, మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసింది అప్పటికి డ్వాక్రా రుణాలు రూ.13,655 కోట్లు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా రుణమాఫీ హామీపై ఇచ్చిన హామీ మేరకు మొదటి ఏడాది 85 లక్షల డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ 8,500 కోట్లు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకొల్ల నారాయణరావు కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), మోటమర్రి బాబా ప్రసాద్, మాచవరపు ఆదినారాయణ, బత్తిన దాస్, పొదిలి లలిత, దేవరపల్లి అనిత, ఇలియాస్ పాషా, పిప్పళ్ల వెంకట కాంతారావు, పాలపర్తి పద్మజ, లంకిశెట్టి నీరజ నూతనంగా ప్రమాణంగా చేసిన అంగన్వాడీ డ్వాక్రా మహిళా కమిటీ సభ్యులు మరియు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కావాలనే జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలు తెస్తున్నారు

చంద్రబాబు ప్రజా ఆదరణ ఓర్వలేకే చీకటి జీవోలు తీసుకొస్తున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు తీవ్రంగా విమర్శించారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్మోహన్రెడ్డి పాదయాత్రలు చేసినప్పుడు పోలీస్ బందోబస్తు ఇచ్చి ఆదర్శంగా నిలిచిన మహనీయుడని, అటువంటి వ్యక్తి సభలు నిర్వహిస్తుంటే పోలీసుల సహాయ సహకారాలు అందించకుండా ఏదో కొద్దిపాటి అవాంఛనీయ సంఘటన జరిగాయని బ్రిటీష్ కాలం నాటి జీవోలను తెచ్చి, ప్రజాస్వామ్యాన్ని నోటిని నొక్కాలని చూడడం చాలా దారుణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఇలియాస్ భాష, కుంచె నాని, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, బత్తిన దాసు, పిప్పళ్ళ కాంతారావు, లంకె వెంకటనారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా 'సంక్షేమం'

విశాలాంధ్ర-అవనిగడ్డ : సీఎం జగన్మోహన్రెడ్డి పార్టీలకతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శనీయమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపీడీఓ పి శైలజకుమారి అధ్యక్షతన బుధవారం కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా 155 మందికి మంజూరైన పింఛన్లు ఎమ్మెల్యే సింహాద్రి పంపిణీ చేశారు. అనంతరం సింహాద్రి మాట్లాడుతూ గతంలో పింఛన్ ఇవ్వాలంటే ఎవరన్నా చనిపోతే వారి స్థానంలో, అదికూడా జన్మభూమి కమిటీలు ఆమోదం తెలిపితేనే ఇచ్చేవారని చెప్పారు. నేడు అర్హులైన ప్రతి వ్యక్తికీ ప్రతినెలా కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ పులిగడ్డ సర్పంచ్లు గౌరుముచ్చు ఉమా, దాసరి విజయకుమార్, వైఎస్ ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్డ కిరణ్, వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ బాషా. ఎంపీటీసీ గోళ్ళ కృష్ణకుమారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో 97.11 శాతం పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో పింఛన్ల పంపిణీ బుధవారానికి 8,444 మందికి పంపిణీ చేసి 97.11 శాతం సాధించినట్లు అధికారులు పేర్కొన్నారు. పెదపూడి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ అంజనేయులు హైదరాబాదులో వైద్యాలయాలలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు వెళ్లి ఇవ్వగా పెదపూడి పంచాయతీ వలంటీర్ సాలి సునీల్ 80 కిలోమీటర్ల దూరం ఉన్న గుంటూరు జిల్లా గోరంట్లలోని వృద్ధురాలు చుండూరు కృష్ణకుమారి వద్దకు వెళ్లి పింఛను ఇచ్చారు.

నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర-పెదపారుపూడి: వైఎస్సార్ పింఛన్ వారోత్సవాల్లో భాగంగా మండలంలో అర్హులైన 124 మంది లబ్ధిదారులకు దోస పాడు కళ్యాణ మండపంలో ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, మాజీ జెడ్పిటిసి మూల్పూరి హరీష, ఆ గ్రామ సర్పంచి వికృతి స్వాతి, రావులపాడు సర్పంచ్ గోళ సోమేశ్వరరావు, చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో గతంలో 4463 పింఛన్లు ఉండేవని, నూతనంగా 124 ప్రభుత్వం నుండి మంజూరు అయినవని మొత్తం 4587 పెన్షన్లు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

చినగొల్లపాలెంలో పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కృత్తివెన్ను: రాష్ట్రప్రభుత్వం పెంచిన పింఛన్లను చినగొల్లపాలెం గ్రామంలో బుధవారం ఎంపిపి కూనసాని గరుడప్రసాదు పంపిణీ చేసారు. మండల వ్యాప్తంగా అవ్వా తాతలకు పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వలంటీర్లు ఇంటింటికి వెళ్ళి అవ్వా తాతలకు డబ్బులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొల్లాటి గంగాధరావు, వైసిపి కన్వీనర్ వైధాని వెంకట్రాజు, సర్పంచ్ సునిల్, బొర్రా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రులో 'రాష్టానికి ఇదేంఖర్మ'

విశాలాంధ్ర-కృత్తివెన్ను: రాష్ట్ర ప్రభుత్వం నియంత పరిపాలనలో ప్రజలు అష్టకష్టాల పాలు అవుతున్నారని పెడన టిడిపి ఇన్చార్జి కాగిత కృష్ణప్రసాదు అన్నారు. నిడమర్రు గ్రామంలో బుధవారం ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాగిత ప్రభుత్వ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బస్వాని మహలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు ఒగుడుగు తలసీరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, మాజీ సర్పంచ్ బస్వాని బంగార్రాజు, బొర్రా మురళీ, చేకూరి వెంకట్రావు, తాతాజీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేదవాడికి పట్టెడు అన్నం దొరకటంలేదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు తీవ్రనిరాశ నిస్పృహలతో జీవిస్తున్నారని దీనికి కారణం టీడిపి,వైసిపి విధానాలే దాంతో ఎన్నడు లేని విధంగా ప్రతి పేదవాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ తెలిపారు. విజయవాడ ప్రెస్క్లబ్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదవాడి ఇంటిలో కనీసం రూ.100 రూపాయలు కూడా లేని పరిస్థితిని తాను స్వయంగా చూశానన్నారు.అఖరుకు కిలో బియ్యం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అనాటి 1959-60నాటి పరిస్థితి నేడు ఎపిలో కనిపిస్తుందన్నారు.టీడిపి, వైసిపి విధానాల వల్ల ప్రతి పేదవాడు అప్పుల పాలయ్యాడన్నారు. నేడు ఎపిలో కాంగ్రెస్ రాజకీయ పరిస్థితిని ఆనాడే మా అధిష్టానంకు వివరంగా లేఖ రాసి ఇచ్చానన్నారు. స్వేచ్ఛ ఉన్న దేశంలో సభలు,సమావేశాలు పెట్ట కూడదని ఆంక్షలు సరి కాదు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎపిలో బి.ఆర్.యస్ రావటనికి ,చంద్రబాబు అక్కడ సభ పెడితే... కేసిఆర్ ఇక్కడ పెడుతున్నాడన్నారు. ఎపిలో వైసిపి ప్రభుత్వం మళ్లీ రానే రాదు పైకి ఎన్ని గొప్పలు చెప్పినా... పతనం ఖాయం నేను గుడిసె గుడిసె తిరిగాను జగన్ ను తిడుతున్నారన్నారు. కాపులు నిరాహారదీక్షలు చేస్తే జరిగే రోజుల లేవని వారు అందరూ ఉమ్మడిగా కాంగ్రెస్లోకి రండి అప్పుడు కాపులనే ముఖ్యమంత్రిగా చేస్తాం అన్నారు.దళిత మహాసభ రాష్ట్ర నాయకులు పాలడుగు విజేంద్ర బహుజన్, పలతోటి ఆంజనేయ ప్రసాద్,దళిత నాయకులు కాటుకూరి డేవిడ్ పాల్గొన్నారు.

కూచిపూడి ఎస్ఐ బదిలీ

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు సర్కిల్లోని కూచిపూడి పోలీస్స్టేషన్ ఎస్ఐ దుర్గాప్రసాదరావును బుధవారం బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాలు జారీ చేశారు.. జిల్లాకేంద్రమైన మచిలీపట్నం కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయటంతో రిలీవైనారు. కే.దుర్గా ప్రసాదరావు గత ఏడాది మార్చి 11నకూచిపూడి పోలీస్స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

గీత దాటితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-కోడూరు : ఉల్లిపాలెంలో బుధవారం కోడూరు సీఐ రాజేంద్రప్రసాద్ ప్రజలుకు చట్టలపై అవగహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకట, జూదం, పందెం వంటి అసంఘీక కార్యక్రమాలు చేపడితే కఠినచర్యలు తప్పవు అని హెచ్చరించారు. అలాగే అసంఘీక కార్యక్రమాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారన్ని అందించాలి అనిసమాచారన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి అని ఆయన తెలియచేసారు.

జేఎన్టీయూకి బ్యాట్మింటన్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ పురుషుల బ్యాట్మింటన్ జట్టు ఎంపికైనట్టు స్థానిక ఎస్.ఆర్. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఎస్.ఎన్.ఆర్. వి.ప్రసాద్ బుధవారం తెలిపారు. తమ కళాశాల క్రీడామైదానంలో జె.ఎన్.టి.యూ పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 35 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఆయన అన్నారు. బాల్ బేట్మింటన్ జట్టుకు కె.బాలాజి (ఎ.బి.ఆర్.సి) ప్రకాశం జిల్లా, జి.అనిల్ (ఎస్.ఐ.టి.ఎమ్) విశాఖపట్నం, ఎ.సాయిరామ్, (ఎస్.ఆర్.కె) విజయవాడ, కె.రాజేష్, ఎమ్.జావేద్లు (ఎస్.ఆర్.జి.ఇ.సి) గుడ్లవల్లేరు, ఎ.చైతన్య(ఎమ్.వి.ఆర్) విజయ నగరం, షేక్ షమీమ్ (సి.ఐ.ఇ.టి) గుంటూరు, టి.సంతోష్ ఫేస్ (ఒంగోలు) ఎమ్.శశాంక్ జి.వి.పి) విశాఖపట్నం, కె.కిషోర్ (సి.ఐ.ఇ.టి) విశాఖపట్నం, స్టాండ్ బై గా హేమంత్ షేక్ .ఖాజా మొహిద్దిన్ (ఎల్.బి.ఆర్) మైలవరం, ఎ.లోకేష్ (ఎ.ఐ.టి.మ్) టెక్కలి ఎంపికయ్యారని కమిటీ సభ్యులు సింగరాజు మురళి రాష్ట్ర బాల్బ్యాట్మింటన్ ఆర్గనైజేషన్ కమిటీ సెక్రెటరీ ఎమ్. చెన్నకేశవరావు తెలిపారు.ఎంపికైన జట్టు ఈ నెల 13 నుంచి 17 వరకూ మంగుళూరులోని విశ్వవిద్యాలయంలో జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయాలలో ఆడనున్నారని ఆయన వెల్లడించారు.ఈ జట్టు ఎంపికా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ తో పాటు యాజమాన్య సలహదారు పొట్లూరి రవీంద్రబాబు, వైస్.ప్రిన్సిపాల్స్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారని చెన్నకేశవరావు వివరించారు.

విఘ్నేష్ ఫెర్టిలిటీ చిల్డ్రన్స్ హాస్పిటల్లో అరుదైన ఐవిఎఫ్ చికిత్సలు

విశాలాంధ్ర-విజయవాడ(వన్టౌన్) : విజయవాడ నగరంలో గత 15 సంవత్సరాలుగా మాతృమూర్తులకు ఎన్నోరకాల సేవలనందిస్తూ వారి ఆదరాభిమానాలను చూరగొన్న విఘ్నేష్ ఫెర్టిలిటీ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, శిఖామణి సెంటర్లో ఇటీవల ఇద్దరు మహిళలకు జరగనటువంటి ఐవిఎఫ్ ప్రొసీజర్ ద్వారా బిడ్డలకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఫెర్టిలిటీ వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి వల్లి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

జీ తెలుగులో బింబిసార సినిమా, సరికొత్త సీరియల్

విశాలాంధ్ర-విజయవాడ(వన్టౌన్) : విజయవాడ. హీరో కళ్యాణ్రామ్, కేథరిన్ థ్రెసా హీరోయిన్లుగా నటించిన సూపర్హిట్ సినిమా బింబిసారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేయబోతోంది. ఈ సినిమాను జనవరి 8వతేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోంది. కళ్యాణ్రామ్, కేథరిన్ థ్రెసా హీరోహీరోయిన్లుగా నటించరు. అలాగే మహి గౌతమి, రాఘవేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్గా ప్రారంభిస్తోంది. ఈ సీరియల్ జనవరి 9వతేదీన సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుంది. ఈ రెండింటితో కొత్త ఏడాది మొదటి వారంలోనే ప్రేక్షకుల కోసం అద్భుతమైన వినోదాన్ని సిద్ధం చేసింది జీ తెలుగు.

రోడ్డు ప్రమాద మృతులకు కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-చల్లపల్లి : రోడ్డుప్రమాదానికి గురై మృతి చెందిన తాపీమేస్త్రిల కుటుంబాల్లో అంతులేని విషాదం నెలకొంది. మంగళవారం సాయంత్రం ఘంటసాల మండలం జీలగలగండి వద్ద జరిగిన ప్రమాదంలో చల్లపల్లి నారాయణరావు నగర్కు చెందిన అబ్దుల్ షరీపుద్దీన్(33), గౌడపాలెంకు చెందిన మార్గాని శివకోటేశ్వరరావు(31) అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసిందే. చల్లపల్లి నుంచీ సుమారు 60 కిలోమీటర్ల దూరమున్న కొరగంటపాలెం (సింగరాయపాలెం దాటిన తర్వాత) గ్రామానికి తాపీపనికి వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఇద్దరూ నిరుపేద తాపీ మేస్త్రీలు కావటంతో వారి మృతితో కుటుంబాల్లో తీవ్ర నైరాశ్యం అలుముకుంది. శివకోటేశ్వరరావుకు వివాహమై రెండేళ్లు. గౌడపాలెంకు చెందిన శివకోటేశ్వరరావుకు వివాహమై రెండేళ్లు అయింది. ప్రేమించి వివాహం చేసుకున్న శివకోటేశ్వరరావు భార్య లావణ్యతో కలిసి జీవిస్తున్నాడు. జీవితాంతం తోడునీడగా ఉండాల్సిన భర్త రెండేళ్లకే వదిలి వెళ్లిపోవటంపై భార్య రోధించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. తల్లి గతంలో మృతిచెందగా, తండ్రి, చిన్నసోదరుడు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా నారాయణరావునగర్కు చెందిన షరీపుద్దీన్ ఇంటికి పెద్దదిక్కుగా ఉన్నాడు. తండ్రి మరణించగా ముగ్గురు కుమారుల్లో రెండవ వాడైన షరీపుద్దీన్ కుటుంబ పోషణ బాధ్యతగా చూసుకుంటాడని బంధువులు తెలిపారు. గురుకుల పాఠశాల సమీపంలో సొంత స్థలంలో ఇల్లు పడిపోవటంతో ఇంటిని నిర్మించుకుంటున్నారు. అద్దెలు కట్టలేక ఇల్లు పూర్తికాకున్నా మరికొద్ది రోజుల్లో ఇంటిలోకి వెళ్లాలని భావిస్తుండగా అంతలోనే మృతిచెందటంతో తీవ్రవిషాదం నెలకొంది. భౌతికకాయాన్ని సొంతింటికి తీసుకురాగా.. కుటుంబసభ్యులు రోధించిన తీరు కంటతడిపెట్టించింది. షరీపుద్దీన్ కు భార్య, ఇద్దరు కుమార్తెలు, తల్లి, సోదరులు ఉన్నారు.

మండలి రాజా నివాళులు

ఘంటసాల మండలం జీలగలగండి వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందిన చల్లపల్లి తాపీ మేస్త్రిలకు కృష్ణాజిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా) నివాళులు అర్పించారు. బుధవారం మధ్యాహ్నం చల్లపల్లి వచ్చిన రాజా గౌడపాలెంకు చెందిన మార్గాని శివ కోటేశ్వరరావు భౌతికకాయాన్ని, నారాయణరావునగర్కు చెందిన అబ్దుల్ షరీపుద్దీన్ భౌతికకాయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియచేశారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆర్యవైశ్య ప్రముకునికి నివాళులు : పడమరవీధికి చెందిన ఆర్యవైశ్య ప్రముకులు బెజవాడ దానయ్య బుధవారం ఉదయం కన్నుమూయగా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియచేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, వార్డుసభ్యుడు బళ్ల వాసు, టీడీపీ నేతలు రావి రాజేశ్వరరావు, వేముల హరికృష్ణ, జాబీర్, కుంభా కృష్ణ అమీద్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేటర్ స్కూలు విద్యార్థులతో పోటీపడి కష్టపడి చదివి పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జడ్పిటిసి రాజులపాటి పార్వతి సూచించారు. మొవ్వ మండలంలోని కాజ శ్రీ పేకేటి నరసారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి పిల్లలకు బుధవారం'జగనన్న స్ఫూర్తి'స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి వారికి పలు సూచనలు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము సారథ్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పుస్తకం ద్వారా అన్ని సబ్జెక్టులలో మెళుకువలు నేర్చుకొని ఏప్రిల్ 3 నుంచి జరిగే పబ్లిక్ పరీక్షల్లో బాగా రాయాలని సూచించారు. అలాగే చదువులో వెనకబడిన పిల్లల (సి మరియు డీగ్రేడ్) పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండి రమాదేవి ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో 51 మంది పదో తరగతి పిల్లలకుఈ పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ సర్పంచి కొడాలి భవాని, ఉప సర్పంచ్ మండా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు పేకెటి వెంకటలక్ష్మి (కాజ-1), ఎల్లమల్లి కుటుంబరావు (కాజ-2)లు, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి

ఏఎంసీ మాజీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు

విశాలాంధ్ర-ఘంటసాల: మండలంలోని రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఏఎంసీ మాజీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబుతో పాటు రైతు సంఘ ప్రతినిధులు అధికారులకు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఘంటసాల కార్యాలయం వద్ద తహసిల్దార్ బి.రామానాయక్, వ్యవసాయ శాఖాధికారి కే.మురళీకృష్ణతో వారు ధాన్యం కొనుగోళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా రైతు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలోని మిషన్ ద్వారా తేమ శాతాన్ని ఎంతకు నిర్ణయించారో అంతకే కొనుగోలు చేపట్టాలని, మిల్లుల వద్ద నిర్ణయించే తేమ శాతంతో రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఆర్.బి.కె లో 20% ఉంటే రైస్ మిల్లుల వద్ద 25 శాతం ఉందని కుంటి సాకులు చెబుతూ రైతుల జేబుకు చిల్లులు పెడుతున్నారని అన్నారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకే తరలిస్తామని, అక్కడి నుంచి మిల్లులకు మీరే పంపించి ఆర్బీకేలో నిర్ణయించిన ధర ప్రకారమే రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించకపోతే రైతు భరోసా కేంద్రాల ముందు దీక్షలు, ధర్నాలు చేస్తామని, రహదారులు మూసేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై తాసిల్దార్ స్పందిస్తూ మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మండలానికి చెందిన రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే సెకండరీ ఫ్యామిలీ సభ్యులకు పింఛన్లు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేలో 101 మందికి సెకండరీ ఫ్యామిలీ పెన్షన్లు (పిపిఓ) చెల్లింపులు చేశామని డిఆర్ఎం శివేంద్రమోహన్ వెల్లడించారు. బుధవారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో సెకండరీ ఫ్యామిలీ పెన్షన్-మెగా పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (సిసిఓ) మేళాను నిర్వహించారు.అవివాహిత, వితంతువులకు సెకండరీ ఫ్యామిలీ పెన్షన్లను పంపిణీ చేశారు.విడాకులు తీసుకున్న కుమార్తెలు, గత 2 సంవత్సరాలలో మరణించిన రైల్వే ఉద్యోగుల యొక్క మానసికంగా,శారీరకంగా వికలాంగుల అయిన వారు అర్హులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డిఆర్శ్రీం మాట్లాడుతూ విజయవాడ డివిజన్ చరిత్రలో ఇది ఒక మైలురాయి అన్నారు. ఇక్కడ డివిజన్లోని మరణించిన రైల్వే ఉద్యోగుల నిజమైన,అర్హులైన ద్వితీయ కుటుంబ పెన్షనర్లకు ఒకేసారి 101 మందికి అందజేయటం విశేషం అన్నారు. గత 2 సంవత్సరాలుగా ప్రపంచం కోవిడ్ మహమ్మారి కారణంగా అనేక పెండింగ్ కేసులు పెరగడానికి దారితీసిందన్నారు. మరణించిన రైల్వే ఉద్యోగుల కుటుంబ సభ్యుల నుండి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. జెపిఓ (జాయింట్ ప్రొసీజర్ ఆర్డర్) జారీ చేసినందుకు,పిపిఓలను పొందడం కోసం లబ్దిదారులు సమర్పించిన ధ్రువపత్రాలను పూర్తిగా పరిశీలించి అర్హతను నిర్ధారించే విధానాన్ని సులభతరం చేసినందుకు సిబ్బంది విభాగం అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. డిపెండెంట్లకు కొత్త పెన్షన్లను తిరిగి పొందేందుకు ప్రత్యేక సెల్ను ఏర్పాటు చేసి, బ్యాంక్ అధికారులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం ద్వారా పెండింగ్లో ఉన్న కేసులను యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేయడం జరిగిందన్నారు.నిరుపేదలకు వారిపై ఆధారపడిన వారికి సహాయం చేయడంలో రైల్వే పరంగా తాము ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామన్నారు. సెకండరీ పెన్షనర్ల సామాజిక స్థితిగతులు మారిన సందర్భంలో సంబంధించిన వ్యక్తులు బాధ్యతాయుతంగా పరిపాలనకు తెలియజేయడం చేయాలన్నారు..ఏడిఆర్ఎం డి.శ్రీనివాసరావు (మౌలిక సదుపాయాలు) మాట్లాడుతూ విజయవాడ డివిజన్ తన ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు అంకితభావంతో సేవలందించడంలో ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 101 మంది ద్వితీయ కుటుంబ పింఛనుదారులలో, 53 మంది అవివాహిత కుమార్తెలు, 2 దివ్యాంగ్ జన్ వార్డులు, 32 వితంతువు కుమార్తెలు మరియు 13 మంది విడాకులు తీసుకున్న కుమార్తెలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గజిటెడ్ సిపిఓ పి.కిషోర్ బాబు ,సీనియర్ డిపిఓ ఎమ్.బాల మురళీధర్, సీనియర్ డిఎఫ్ఎమ్ పి. చంద్రశేఖర్ బాబు, డిపిఓ షాహబాజ్ హనూర్,ఏపిఓ బి. సాయిలా సుధాకర్,పి.మాణిక్యాల రావు,కె. శ్రీనివాస్,పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు కేటాయించాలి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : జిల్లాలో నిర్మించిన టిడ్కో ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు వెంటనే కేటాయించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సీపీఐ విజయవాడ నగర సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో డి.సీతారావమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంపిక చేసి డిపాజిట్లు కట్టించుకున్న టిడ్కో లబ్దిదారులకు సంవత్సరాలు గడుస్తున్నా ఇళ్లు స్వాధీనపర్చకోవటం అన్యాయం అన్నారు. అప్పులు చేసి డిపాజిట్లు కట్టిక వారు ఇల్లు రాక అప్పులు తీర్చే పరిస్థితి లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కట్టిన ఇళ్లు కూడా శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారాయని తెలిపారు. ఆ ఇళ్లకు వెంటనే మరమ్మతులు పూర్తి చేసి లబ్దిదారులకు ఇళ్లు కేటాయించాలని కోరారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ సామాజిక పింఛన్లను ముఖ్యమంత్రి జగన్ ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కుంటున్నారని విమర్శించారు. ఫించన్ రూ.250 పెంచటం సంతోషమేనని అయితే కరెంటు బిల్లు ఎక్కువ వచ్చింది, ఇంట్లో ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు వంటి కుంటి సాకులు చూపించి లబ్దిదారుల జాబితాలో కోత విధించారని చెప్పారు. వితంతువులు, వృద్ధుల పింఛన్‌లలో కోత విధించటం దుర్మార్గం అన్నారు. అర్హులైన అందరికీ పింఛన్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో దాదాపు 4వేల మందికి పింఛన్ లేకుండా చేశారని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో టిడ్కో లబ్దిదారులను కలిసి అర్జీలపై సంతకాలు సేకరించాలని సూచించారు. పెన్షన్లు కోల్పోయిన వారిని సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపట్టటానికి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఈ సమావేశంలో నగర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సీపీఐ నాయకులు జూనెబోయినకి మాతృవియోగం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: సీపీఐ పట్టణ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది జునెబోయిన శ్రీనివాస్ మాతృ మూర్తి జునెబోయిన రాములమ్మ బుధవారం ఉదయం మృతి చెదారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వగ్రామం అయిన సూర్యాపేట జిల్లా రేవూరు గ్రామానికి వెళ్ళి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

20వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: రవాణా సౌకర్యాన్ని సాకుగా చూపించి 36 సంవత్సరాలుగా కొనసాగుతున్న మండల కేంద్రాన్ని వీరులపాడు నుండి జుజ్జూరు గ్రామానికి తరలించడం హేయమైన చర్యని వీరులపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ సిపిఐ నాయకులు వట్టికొండ చంద్రమోహన్ అన్నారు.మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 20వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో వట్టికొండ చంద్రమోహన్ మాట్లాడుతూ ఇప్పటికైనా మండల కేంద్ర ప్రక్రియ మానుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలు వీరులపాడు గ్రామానికి చెందిన సోంబత్తిన నారాయణ, దామాల తిరుపతిరావు, కన్నమాల చెన్నయ్య,కనపర్తి ఉద్దండు,కనపర్తి జలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి సన్నిధిలో మంత్రి జోగి

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలిలోని వేణుగోపాల స్వామి దేవాలయాన్ని బుధవారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు కూరాకుల వెంకటకృష్ణ, టి వీరప్రసాద్, టి వెంకటకృష్ణ లు గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ను ఆలయ సాంప్రదాయబద్ధంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. నెమలి పర్యటన అనంతరం మంత్రివర్యులు జోగిరమేష్‌కు తిరుగు ప్రయాణం లో తోట మూల రింగ్ సెంటర్ వద్ద మండల జడ్పిటిసి సభ్యులు కోట శ్యాముల్ శుభాకాంక్షలు తెలిపారు.

షాపింగ్‌మాల్స్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా?

షాపింగ్ మాల్ యాజమాన్యాల లంచాల మత్తులో పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న పోలీసు అధికారులు
- ఏఐవైఎఫ్ ఎన్టీర్ జిల్లా అధ్యక్షుడు లంకా గోవింద రాజులు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ నగరంలో ఉన్న షాపింగ్ మాల్స్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా? అని అఖిలభారత యువజన సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు లంకా గోవిందరాజులు ప్రశ్నించారు. విజయవాడ దాసరి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్, చందనా బ్రదర్స్, శుభమస్తు, ఆర్ఎస్ బ్రదర్స్, స్వీట్ మ్యాజిక్, స్వగృహ ఫుడ్స్, భీమా జూనియర్స్, సిఎంఆర్,షాపింగ్ మాల్స్ ముందు ట్రాఫిక్ రద్దీ వల్ల ప్రజానికం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతూ ఉంటే షాపింగ్ మాల్స్ నిర్వాహకులు మాత్రం ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వారి మాల్స్ ముందు ఉండే ప్రధాన రోడ్లను వారి సొంత పార్కింగ్ ప్రదేశాలుగా మార్చడాన్ని ఆయన ఖండించారు. నగరంలో బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు లెనిన్ సెంటర్ ప్రాంతాలలో అధిక సంఖ్యలో షాపింగ్ మాల్స్ ఉన్నాయని, షాపింగ్ మాల్స్ వారు రోడ్లనే పార్కింగ్ ప్రదేశాలుగా మార్చడం వలన రోడ్డులో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇందువల్ల ఆ రోడ్డులో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వివరించారు. ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన పోలీస్ అధికారులు షాపింగ్ మాల్స్ యాజమాన్యాలు ఇచ్చే లంచాల మత్తులో జోగుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న షాపింగ్ మాల్స్ పై చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాని, అయ్యప్ప,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అందుల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అందుల్లో వెలుగులు నింపి ఆరాధ్య దైవంగా నేటికి కొనియాడబడుతున్న లూయిస్ బ్రెయిలీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సర్ లూయిస్ బ్రెయిలీ 214 జయంతి వేడుకలను బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1809 సంవత్సరంలో జనవరి 4వ తేదిన ఫ్రాన్స్ దేశంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ శాస్త్రవేత్త కృషి ఫలితంగానే ఆయన రూపొందించిన లిపి ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అందులు నేడు చదవడం రాయడం జరుగుతుందన్నారు. 8వ ఏట చిన్నతనంలోనే దురదృష్టవశాత్తు కళ్ళను కోల్పోయిన బ్రెయిలీ శాస్త్రవేత్తగా పరిశోదనలు చేసి లిపిని కనుగొన్నారన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా నేటికి ఆయన కనుగొన్న లిపిని ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగించడం జరుగుతుందన్నారు. కుడి నుండి ఎడమకు రాయడం లిపి ప్రత్యేకత అని 40 ఏళ్ళ వయస్సు వరకు మాత్రమే జీవించిన బ్రెయిలీ లిపిని కనుగొనడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విజయమేరీ అంధుల పాఠశాల విద్యార్థిని వర్షిత బ్రెయిలీ లిపిని చదివి, వినిపించి అందరిని ఆకట్టుకుంది. అందులకు ఉపకరించే ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేసి అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వయోవృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రామ్‌కుమార్, జిల్లా అంధ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రబాబు, ఇండియన్ బ్లైయింన్ క్రికెట్ కెప్టెన్ అజయకుమార్‌రెడ్డి, న్యూ లైఫ్ వెల్ఫేర్ అసోసియేష్ అధ్యక్షులు స్వామి, డాక్టర్ జీ.శంకర్‌రావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

బదిరి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బదిరిలు విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు. కృషి చేస్తామని ఏపి ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు.బుధవారం గాంధీనగర్‌లోని ఏపి ఎన్జీవో కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బదిరిలు విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగుల సంఘం రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎన్‌జీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిరిలు విభిన్న ప్రతిభావంతుల కోవకు చెందిన ఉద్యోగులు మొక్కవోని ధైర్యంతో విధులను నిర్వర్తించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకొని వృత్తిలో రాణించడం ద్వారా సకాలంగులకు ధీటుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల బదిరిల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వై శ్రీనివాస్ కార్యదర్శి ఎస్ పాండురంగారావు, సహ అధ్యక్షులు బి. లక్ష్మన్ కుమార్, ఉపాధ్యక్షులు డి శివకుమార్, సెక్రటరీ టిటి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ షెక్ ముస్తాఫా, కోశాధికారి యం శ్రీనివాసరావు,మహిళా కార్యవర్గ సభ్యులు ఏ నాగ దీప్తి, పి కృష్ణకుమారి, నగర అధ్యక్షులు సిహెచ్ శ్రీరామ్,కార్యదర్శి కె. సంపత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

నందిగామ యార్డ్ చైర్మన్‌గా ఏఐఎస్ఎఫ్ మాజీ నేత మస్తాన్ నేడు పదవీ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-నందిగామ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య మాజీ నాయకులు ఎండి మస్తాన్ నందిగామ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయన గురువారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ చైర్మన్ సూర్యదేవర నాగేశ్వరరావు శిష్యునిగా గుర్తింపు పొందిన మస్తాన్, విద్యార్థి సమాఖ్య ఉద్యమాల్లో చురుగ్గా పనిచేశారు. నందిగామ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా మూడుసార్లు విజయం సాధించారు. ఉప సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన తర్వాత కౌన్సిలర్ గాను గెలుపొందారు. తాను ప్రాతినిధ్యం వహించే వార్డు అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగిన మస్తాన్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించింది. గురువారం వేలాదిమంది పార్టీ శ్రేణుల సమక్షంలో ఆయన పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ల సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తదితరులు హాజరు కానున్నారు.

విగ్రహాల ఏర్పాటుకు సహకరించండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణకు సహకరించాలని దళిత బహుజన ఐక్యవేదిక సభ్యులు బుధవారం విస్సన్నపేటలో ఎమ్మెల్యే కె.రక్షణనిధిని కలసి వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన తనవంతు కృషి మహామహుల విగ్రహాల ఏర్పాటుకు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చి, తనవంతు సహకారమందిస్తామని తెలిపారు. అనంతరం వేదిక సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేదిక అధ్యక్ష, కార్యదర్శులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కొండా రాజ్‌కుమార్, సభ్యులు గొర్రె లాజరస్, జి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ దినోత్సవం

విశాలాంధ్ర-వత్సవాయి : మండల కేంద్రమైనవత్సవాయి లోని నాన్ భవిత సెంటర్ నందు ప్రపంచ లూయిస్ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.... ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యా వనరుల ఉపాధ్యాయురాలు డి. ఉదయలక్ష్మి, బ్రెయిలీ లిపి ద్వారా అంధ విద్యార్థులకు బోధన ఏ విధంగా చేయటం జరుగుతుందో తల్లిదండ్రులకు వివరించినారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య !

సాయి భార్గవి(ఫైల్)

విశాలాంధ్ర-వత్సవాయి: వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన సింగవరంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు సమాచారం మేరకు గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన సాయి భార్గవికి(32) సింగవరం గ్రామానికి చెందిన సింధు నరసింహారావుతో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక పాప ఒక బాబు ఉన్నారు. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు వివాహమైన మొదటి నుండి వీరి కాపురంలో తరచూ గొడవలు అవుతూ సాయి భార్గవి తన పుట్టింటికి వెళుతూ ఉండేది. తన భర్త నరసింహారావును కుటుంబ సభ్యులు మద్యాన్ని మానేయమని హెచ్చరించినా తన వైఖరిని మార్చుకోలేదు. చేసేదేమీ లేక సాయి భార్గవి సర్దుకుపోయేది. అయితే బుధవారం పిల్లలు పాఠశాలకు వెళ్లిన తర్వాత మద్యం మత్తులో ఉన్న తన భర్త వాగ్వివాదానికి దిగడంతో మనస్థాపానికిలోనై ఇంటిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపోయిందని గ్రామస్తులు తెలిపారు. సాయిభార్గవి చనిపోయిన సమయంలో తన భర్త కూడా ఇంట్లో ఉండడం వల్ల పలు అనుమానాలకు తావు ఇస్తున్నాయి. తన భర్త వల్లే సాయి భార్గవి చనిపోయిందని భార్య కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా స్థానిక ఎస్ఐ అభిమన్యు తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం కొత్తనాగులూరు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పాలంకి విజయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విద్యను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంతో నాడు-నేడు గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామినేని వీరస్వామినాయుడు, కలకొండ రామారావు, సర్పంచ్ ముదగన నాగరాజు, కలకొండ ప్రసాద్,వైస్ సర్పంచ్ తోమ్మండ్రువీరయ్య, సచివాలయ కన్వీనర్ బజారు కొండలరావు(బుజ్జి) స్కూలు కమిటీ చైర్మన్ కారంగుల జమలయ్య, పాఠశాల హెచ్‌మాస్టర్ వరద శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బీమా లబ్ధి దారులకు డబ్బు అందజేసిన సర్పంచ్ జ్యోతి బ్రాహ్మం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అనిగండ్లపాడులో ఇంజమూడి పున్నయ్య కుటుంబ సభ్యులకు సర్పంచ్ బి జ్యోతిబ్రహ్మాం బీమా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మోయలేని భారాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జగన్మోహన్‌రెడ్డి పాలనలో పేదలు మోయలేని భారాలు మోస్తున్నారని క్లస్టర్ ఇన్‌చార్జ్ గంగాధర్, డివిజన్ పార్టీ అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, మైనారిటీ నాయకులు ఎంఎస్ బేగ్‌లు అన్నారు. బుధవారం విజయవాడ 50వ డివిజన్‌లో ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యాలయ కార్యదర్శులు సారేపల్లి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు యాట్ల శ్రీనివాస్, ప్రసాద్‌లు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కొత్తగా మంజూరైన సామాజిక పింఛన్లను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మునుకుళ్ళలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ నర్సిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, గ్రామ సర్పంచు సిరికొండ కుమారి, మల్లేల లో పిఎసి చైర్మన్ కలకొండ రవికుమార్ ,సర్పంచ్ వంగూరి మరియమ్మ, రోలు పడి లో సర్పంచ్ ముండ్లపాటి కాంతమ్మ, పిఏసిహెచ్ చైర్మన్ బండి రవి, పెద్దవరంలో సర్పంచ్ అప్పారావు లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు.

బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలో,రాష్ట్రంలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ ప్రజలు ఉన్నారని అయితే వారికి రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా ఎక్కడా న్యాయం జరగటం లేదని ముఖ్యమంగా రాజ్యాధికారం అందని ద్రాక్షగా ఉందని రానున్న ఎన్నికల్లో ఈ వర్గాల ప్రజలకు చట్టసభల్లో ప్రవేశించే విధంగా చేయటమే రాజ్యాధికార పార్టీ లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు వి.వి.ఆర్.నారగోని పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల జనగణన జరపాలని అప్పుడే ఎవరి నిష్పత్తి ఎంత అనేది తెలుతుందన్నారు. బేతు రామ్మోహనరావు,మేకా వెంకటేశ్వరరావు, కె.ప్రసాద్,డాక్టర్ ఎం.అంకయ్య, ఆకురాతి మురళీకృష్ణ, ఆప్పికట్ల జీవరత్నం, పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: చౌటికల్లులోని ఎంపీ యూపీస్కూల్ లో బుధవారం ఎస్ ఈ బి ఆద్వారయంలో మత్తు పదార్థాలు సేవించటంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును ఎక్సైజ్ సి.ఐ కె. కాత్యాయని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బుద్ధిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె కోరారు. మత్తు పదార్థాలు సేవించటంతో జీవితాలు నాశనం అవ్వడమే గాకుండా కుటుంబాలను సమాజంలోచిన్న చూపు, చుస్తారన్న విషయం గ్రహించాలని విద్యార్థులకు చెప్పారు. నేటి విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సి.ఐ పేర్కొన్నారు. ఈ కార్యమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయ దు.,గ్రామసర్పంచ్, ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, నూతన పింఛన్ల మంజూరు దీనిలో భాగమేనని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి అన్నారు. విస్సన్నపేటలో బుధవారం నూతన పింఛన్ల పంపిణీ సందర్భంగా వారోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ నవరత్నాల అమలుకు కట్టుబడి ఉన్నారని, ఇచ్చిన హామీలకు మించి, పేదలకు న్యాయం జరిగే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరి ఆర్థిక పరిస్థితి మెరుగుపడే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో ఆయనతోపాటు సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పింఛన్ పంపిణీ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రక్షణ నిధి మంజూరైన 373 పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ మన మండలంలో నెలకు మూడు కోట్ల 12 లక్షల 63,000 పెన్షన్ లబ్ధిదారులకు వస్తున్నాయని, డ్వాక్రా మహిళలకు నియోజకవర్గ స్థాయిలో రూ.162 కోట్లు మూడు విడతలగా రుణమాఫీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోట శ్యాముల్, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, ఎమ్మార్వో జి బాలకృష్ణారెడ్డి, పలువురు ప్రభుత్వ అధికారులు, జిల్లా స్థాయి, మండల స్థాయి వైఎస్ఆర్సిపి నేతలు, పాల్గొన్నారు.

Change of Name

I, **SREE LALITHA KODE** (Old Name), W/o. Paladugu Satya Sai Krishna, R/o. Flat No. 101, Lakshmi Kalyan Comple, Venkateswara Nagar, Vijayawada, A.P. India. My name has been changed to **PALADUGU SRI LALITHA** (New Name). Here after my name is known and called as **PALADUGU SRI LALITHA.**

HINDUJA LEYLAND FINANCE
హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : నం.1, సర్దార్ పటేల్ రోడ్డు, గుండీ, చెన్నై-600032, కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఏ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 54-20-10/1ఏ, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవాడ-520008.

అందజేయబడని నోటీసుల కోసం సర్ఫేసీ డిమాండ్ నోటీసు పత్రికా ప్రకటన
కింద పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి పొందిన రుణ సౌకర్య ప్రయోజనం యొక్క అసలు మరియు వడ్డీ మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమయినారు. ఈ రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత దీని గురించి బహిరంగ ప్రకటన మార్గంలో వారికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	హామీగా పెట్టిన ఆస్తి/నిర్బంధంలోకి తీసుకోబోవు ఆస్తి యొక్క చిరునామా	నోటీసు పంపిన తేదీ	నోటీసు తేదీ నాటికి బకాయి	రుణ ఖాతా సంఖ్య
1. ఎం/ఎస్. మాన్య లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్.నం.54-8-72, ప్లాట్ నం.59 మరియు 60, II క్రాస్, 2వ రోడ్, జవహర్ ఆటో నగర్, విజయవాడ, పిన్-520010 2. సజ్జా మోహన్ ఫున్నెప్ డోర్ నెం. 39-9-35, ఎస్‌వీఎస్ టెంపుల్ స్ట్రీట్, లబ్బీపేట, విజయవాడ, వెంకటేశ్వరపురం, పిన్-520010 3. రావినేని ఫణేంద్ర హెచ్.నం.8-3-318/11/11-ఏ, ఫ్లాట్ నం.502, శ్రీ దుర్గా ఉమా నిలయం అపార్ట్‌మెంట్స్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ - 500073 4.రావినేని శ్రీ లక్ష్మి హెచ్.నం.8-3-318/11/11-ఏ, ఫ్లాట్ నం.502, శ్రీ దుర్గా ఉమా నిలయం అపార్ట్‌మెంట్స్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ - 500073 5.సజ్జా లక్ష్మణరావు డోర్ నెం. 39-9-35, ఎస్‌వీఎస్ టెంపుల్ స్ట్రీట్, లబ్బీపేట, విజయవాడ, వెంకటేశ్వరపురం, పిన్-520010.	ఆంధ్రప్రదేశ్, విజయవాడ, జవహర్ ఆటోనగర్, ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న బ్లాక్ నం.37, ప్లాట్ నం.59&60, సర్వే నం.494లో 1000 చదరపు గజాలు లేదా 836.1 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వాణిజ్య అవసరాల నిమిత్తం నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న ఏఆర్‌సిసి భవనం. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.61, దక్షిణం: ప్లాట్ నం.56, తూర్పు: మురళీకృష్ణ ఆస్తి పడమర: 60అడుగుల వెడల్పు రోడ్డు.	31-10-2022	రూ. 75,84,960/-	APHOHYC 000002

నోటీసుకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా చర్యలు తీసుకోబడును. పై రుణగ్రహీతలు/లు మరియు/ లేదా వారి హామీదారులు (వర్తించే చోట) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి చెల్లింపులు చేయాలని సూచించడమైనది. విఫలమైతే, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం కింద తదుపరి చర్యలు తీసుకోబడును.

తేదీ : 04.01.2023
ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి
హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్.

HINDUJA LEYLAND FINANCE
హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : నం.1, సర్దార్ పటేల్ రోడ్డు, గుండీ, చెన్నై-600032, కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఏ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 54-20-10/1ఏ, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవాడ-520008.

అందజేయబడని నోటీసుల కోసం సర్ఫేసీ డిమాండ్ నోటీసు పత్రికా ప్రకటన
కింద పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి పొందిన రుణ సౌకర్య ప్రయోజనం యొక్క అసలు మరియు వడ్డీ మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమయినారు. ఈ రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత దీని గురించి బహిరంగ ప్రకటన మార్గంలో వారికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	హామీగా పెట్టిన ఆస్తి/నిర్బంధంలోకి తీసుకోబోవు ఆస్తి యొక్క చిరునామా	నోటీసు పంపిన తేదీ	నోటీసు తేదీ నాటికి బకాయి	రుణ ఖాతా సంఖ్య
1. ఎం/ఎస్. మాన్య లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్.నం.54-8-72, ప్లాట్ నం.59 మరియు 60, II క్రాస్, 2వ రోడ్, జవహర్ ఆటో నగర్, విజయవాడ, పిన్-520010 2. సజ్జా మోహన్ ఫున్నెప్ డోర్ నెం. 39-9-35, ఎస్‌వీఎస్ టెంపుల్ స్ట్రీట్, లబ్బీపేట, విజయవాడ, వెంకటేశ్వరపురం, పిన్-520010 3. రావినేని ఫణేంద్ర హెచ్.నం.8-3-318/11/11-ఏ, ఫ్లాట్ నం.502, శ్రీ దుర్గా ఉమా నిలయం అపార్ట్‌మెంట్స్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ - 500073 4.రావినేని శ్రీ లక్ష్మి హెచ్.నం.8-3-318/11/11-ఏ, ఫ్లాట్ నం.502, శ్రీ దుర్గా ఉమా నిలయం అపార్ట్‌మెంట్స్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ - 500073 5.సజ్జా లక్ష్మణరావు డోర్ నెం. 39-9-35, ఎస్‌వీఎస్ టెంపుల్ స్ట్రీట్, లబ్బీపేట, విజయవాడ, వెంకటేశ్వరపురం, పిన్-520010.	ఆంధ్రప్రదేశ్, విజయవాడ, జవహర్ ఆటోనగర్, ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న బ్లాక్ నం.37, ప్లాట్ నం.59&60, సర్వే నం.494లో 1000 చదరపు గజాలు లేదా 836.1 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వాణిజ్య అవసరాల నిమిత్తం నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న ఏఆర్‌సిసి భవనం. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.61, దక్షిణం: ప్లాట్ నం.56, తూర్పు: మురళీకృష్ణ ఆస్తి పడమర: 60అడుగుల వెడల్పు రోడ్డు.	31-10-2022	రూ. 4,63,64,992/-	ATVJV 100719

నోటీసుకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా చర్యలు తీసుకోబడును. పై రుణగ్రహీతలు/లు మరియు/ లేదా వారి హామీదారులు (వర్తించే చోట) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి చెల్లింపులు చేయాలని సూచించడమైనది. విఫలమైతే, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం కింద తదుపరి చర్యలు తీసుకోబడును.

తేదీ : 04.01.2023
ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి
హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సమస్యలు తెలుసుకునేందుకే గడపగడపకు వస్తున్నాం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. స్థానిక పంచాయితీ పరిధిలోని వీవర్స్ కాలనీ లో బుధవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించగా, నాడు నేడు, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటకే సేవలు, సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి తెలిపారు. మేలు జరిగితేనే ఆదరించమని దమ్ముగా చెప్పిన ముఖ్యమంత్రి దేశంలోనే ఎవరూ లేరన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సింహాద్రి చెప్పారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ. వైఎస్సార్సీపీ నియోజకవర్గలి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, వ్యవసాయ సలహామండలి జిల్లా సభ్యులు సామర్ల రాముడు, ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్, పార్టీ నాయకులు సింహాద్రి రామనాథం, గార్లపాటి గోపీ,మేడికొండ సంతోషరావు, పర్చూరి శ్రీనివాసరావుతో పాటు పలువురు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ఆధ్వర్యంలో ఉచిత వెటర్నీ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గుడివాడ : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో బుధవారం గుడివాడ రూరల్ మండలం చిన్నఎరికపాడు గ్రామంలో ఉచిత మెగా వెటర్నరీ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ రామదేని వేణుబాబు క్యాంపు ప్రారంభించి పాల రైతులకు మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపద్రష్ట వెంకటసత్యగాయత్రి జ్ఞాపకార్థం అమె కుమారులు వితరణతో వెటర్నరీ మెడికల్ క్యాంపును నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ వేణులు సుమారు 90 పశువులకు పరీక్షలు నిర్వహించి ప్రగతి క్లబ్ ద్వారా ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి అధ్యక్షులు మల్లంపల్లి వెంకట్రావు, కోశాధికారి అనే నవీన్, జిల్లా నాయకులు ఉప్పద్రష్ట రాంబాబు, ఎం.వీరశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్ఎ-1 పరీక్షా పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం ఆధ్వర్యంలో సమ్మేటివ్ -1 పరిక్షలు మండలంలో ప్రశాంతంగా మొదలయ్యాయి.ప్రభుత్వ పాఠశాలకు తాడంకి కపిలేశ్వరపురం హనుమంతపురం పమిడిముక్కల అగినపర్రు మెడూరు చోరగుడి కూడేరు, ప్రైవేటు పాఠశాల జీసస్ ఉన్నత పాఠశాల కాగా మండల పరిషత్ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన పరిక్షా పత్రములు కాంప్లెక్స్ ద్వారా పంపిణి చేశారు.సి.ఇ. బోర్డు వారు సీల్ కవర్ల లలో పంపిణీ చేసి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు పేపర్లు కు కవర్లు (బహిర్గతంగా)లేకుండా ఇవ్వటం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

దేవాంగ ప్రముఖులు చర్చలు

విశాలాంధ్ర-పెడన : సమాజంలో దేవాంగులకు రాజకీయ సామాజిక అభివృద్ధి చెందాలంటే సమిష్టిగా భవిష్యత్తు కార్యాచరణ తీసుకోవాల్సిందేనని పలువురు దేవాంగ ప్రముఖులు అభిప్రాయపడ్డారు. బుధవారం రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు నివాస గృహంలో రాష్ట్రస్థాయి దేవాంగ ప్రముఖులు కలిసి భవిష్యత్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా దేవాంగ కుల అభివృద్ధి చెందాలంటే తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ దేవాంగ సాధికార కమిటీ చైర్మన్ బీరక ప్రసాద్, సభ్యులు సిహెచ్ మధు, యర్రా. నాగరాజు(రాజా) రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, దేవాంగ ప్రముఖులు పడాల వీరభద్రరావు, రొబ్బి. కుమార్ పాల్గొన్నారు

జగన్నాథస్వామికి లక్ష తులసి దళార్చన

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం జగన్నాథపురం లో వేంచేసి ఉన్న పురాతన శ్రీ సుభద్ర బలరామ సహిత జగన్నాథ స్వామి దేవాలయంలో బుధవారం జగన్నాథ స్వామి వారికి లక్ష తులసి దళార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీ ఆంజనేయ స్వామి వారికి నాగవల్లి అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు బృందావనం సుధీర్ ఆచార్యులు ఆధ్వర్యంలో 15 మంది రుత్వికులు ఉదయం నుండి సుదర్శన్ హెూమం, అనంతరం లక్ష తులసి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమం వీక్షించడానికి మచిలీపట్నంలో పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు జగన్నాథపురం మహిళా సంఘం ఆధ్వర్యంలో గోవింద నామాలు, సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. తోట వీరాంజనేయులు ప్రసాద్ దంపతులిచే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ మాజీ ట్రస్టీలు లంకిశెట్టి బాలాజీ, మాదిరెడ్డి అంజిబాబు, డి.భారత్, పూజా కార్యక్రమాలు పర్యవేక్షించారు.

ఖోఖో పోటీలలో అవనిగడ్డకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇంటర్ కాలేజీయేట్ కోకో పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి బుధవారం తెలిపారు. జనవరి 2,3 తేదీలలో ఏఎన్నార్ కళాశాల గుడివాడలో జరిగిన ఇంటర్ కాలేజీయేట్ కోకో పోటీలలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు టీ. పవన్ కుమార్, డి. జీవన్ కుమార్, కే. మకృపాసాగర్, కే.రవి భార్గవ్,ఆర్. మహేష్, ఎన్.గోపిరాజు, డి. సాయి పృధ్వి, పివిఎన్.బాబు, పి.ఏసుబాబు, ఎన్ జై కుమార్, ఎస్కె.ఆసిఫ్, ఎన్.లోకేష్ బాబు,ఎన్.పార్థు, ఎన్ ప్రవీణ్ లు ద్వితీయ స్థానం సాధించగా,ఈ పోటీలలో పాల్గొన్న టీ.పవన్ కుమార్,కే రవి భార్గవ్,ఆర్.మహేష్ లు సౌత్ జోన్ కి అర్హత సాధించగా కళాశాల ఇన్చార్జి పిడి జి గోపాలకృష్ణ , అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు .

సీఐ, ఎస్ఐ సేవలు అభినందనీయం

జడ్పిటిసి తుమ్మల మురళి కృష్ణ

విశాలాంధ్ర-ఘంటసాల: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ఆంధ్రమహావిష్ణు దేవాలయ ప్రాంగణంలో ఎటువంటి అల్లర్లు గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణ సృష్టించి భక్తులకు ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం జరిగేలా సహకరించిన చల్లపల్లి సీఐ బీవీ రవికుమార్ ఎస్ఐ కూచిపూడి శ్రీనివాసరావు లకు వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు పిఎసిఎస్ కొత్తపల్లి అధ్యక్షులు తాతినేని వెంకటకృష్ణారావు, టీసీ నాయకులు అర్జునరావు, గ్రామస్తులైన పవన్, మాజీ ఎంపీటీసీ ఆత్మూరు సీతారామరాజు కొండవీటి కృష్ణ, ముసలయ్య, చిట్టూరి రమేష్ కమలాకర్రావు రాంబాబు, గ్రామస్తులు కలిసి సీఐ బీవీ రవికుమార్, ఎస్ఐ కూచిపూడి శ్రీనివాసరులకు పౌర సన్మానం నిర్వహించారు .

చంద్రబాబు పర్యటన అడ్డుకోవడంపై నిరసన

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతిపక్ష నేత చంద్రబాబును పెద్దూరులో అడ్డుకున్న పోలీస్ల తీరుపై టిడిపి నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కోతిబోమ్మ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలు మాట్లాడుతూ నిరంకుశత్వానికి కొత్త అర్థం చెప్పేలా రాష్ట్రంలో వైసిపి పాలన సాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సభలు,రోడ్ షోలను నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను టిడిపి నేతలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, షేక్ జానీషరీఫ్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, దాసి శ్యామ్, నాగరాజు, కంచర్ల సుధాకార్, షేక్ సర్కార్, అర్నేపల్లి పాండు, ఏడుకొండలు, ముళ్ళపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు. తెలుగురైతు రాష్ట్రకార్యదర్శి చల్లగుళ్ళ ఖండన దేశ రాజకీయాల్లో ఎక్కడా లేనివిధంగా చంద్రబాబు పర్యటించే వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడం దారుణాతి దారుణమని తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం ఖండించారు.

పిన్నమనేనిలు ఖండన

మాజీ ముఖ్యమంత్రి జాతీయ నాయకుడన్న కనీస గౌరవం కూడా లేకుండా ఆయన పర్యటనను అడ్డుకోవడం దారుణమాని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ)లు ఒక ఖడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరచేత్తో సూర్యుడిని ఆపలేరని చంద్రబాబును ఎంత అణిచివేస్తే ప్రజానిక మద్దతుతో అంతకు పదింతలు పైకి లేస్తారన్నారు. పులివెందుల రాజారెడ్డి రాజ్యాంగాన్ని కుప్పంలో అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్నికి ముఖ్యమంత్రి జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయియాని హెచ్చారించారు.

వెనిగండ్ల రాము ఖండన

ఆంధ్రప్రదేశ్లో పోలీసులు వైకాపా కార్యకర్తలుగా వ్యవహారిస్తున్నారంటూ టిడిపి ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఒక ప్రకటనలో ఖండిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న టిడిపిపై పోలీసులతో దాడులు చేయించడం సరికాదన్నారు. సొంత నియోజకవర్గంలోకి వెళ్తున్న చంద్రబాబును ఏ ఉద్దేశంతో పోలీసులు అడ్డుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మత్తుకు బానిసైన వారిని సామాజిక బాధ్యతతో కాపాడాలి

విశాలాంధ్ర-విజయవాడ : మాదక ద్రవ్యాలకు బానిసలైన విద్యార్థులను, యువతను మనమందరం సామాజిక బాధ్యతతో కాపాడాలని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజ్ గోళ్లమూడి శేఖర్బాబు అన్నారు. నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో చిట్టినగర్ టైలర్పేట లోని సచివాలయంలో సచివాలయ సిబ్బందికి మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు పిల్లలతో యువతతో ఎక్కువ సమయం కేటాయించలేక పోవటం వల్ల అందమైన జీవితాన్ని మత్తు తో దుర్భరం చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి వారిని గుర్తించి బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ కు పంపించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం, సామజిక మాధ్యమాలు ఎంత మంచికి ఉపయోగపడుతుందో అంత కంటే కీడు ఎక్కువగా చేస్తున్నాయని చెప్పారు. వ్యక్తులలో ఒంటరితనం, డిప్రెషన్కు సోషల్ మీడియా కారణమవుతుందన్నారు. తద్వారా అనేక మంది లో నిద్ర లేమితో బాధపడుతున్నారని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాతో వచ్చే దుష్ప్రభావాలు -వెనకబడిపోతున్నామనే భయం, ఒంటరితనం, నిరాశ మరియు ఆందోళన, సైబర్ బెదిరింపులు ఉంటాయని, బానిసలైన వారిని ముందుగా గుర్తించి సరిఅయిన అవగాహన, కౌన్సెలింగ్, మెడిసిన్తో బయటపడవచ్చు అని తెలిపారు. ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావచ్చు అన్నారు, ఈ రకమైన చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ ఏర్పాటు చేసిన బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్, పొలసనపల్లి గ్రామం, నుజివీడు లో ఏర్పాటు చేశామని, మానసిక సమస్యలకు విజయవాడలో "నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని"డాన్ బోస్కో నవజీవన్ బాల భవన్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. అవసరం అయిన వారు ఫోన్ నంబర్: 9490492020లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో సచివాలయ అడ్మిన్ కె విగ్నేశ్వరావు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, బి భార్గవి, యస్ కె ఆశిఫా, ఆరోగ్య సిబ్బంది పి రత్నకుమారి నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎఫ్ మమతా, యం డి వసంత కుమారి, పాల్గొన్నారు.

నందన వనంగా చెత్త నుండి సంపద కేంద్రం : వేల్పుల

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : సాధారణంగా చెత్త సంపద కేంద్రం అంటే దుర్గంధంతో రకరకాల చెత్తతో నిండి ఉంటుంది. కానీ దానికి భిన్నంగా పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల కుమారి ఎన్నికైన నాటి నుండి ఈ చెత్త నుండి సంపద కేంద్రం పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఒకప్పుడు దుర్గంధంతో చెత్తతో నిండి ఉండే చెత్త సంపద కేంద్రం నేడు సుందర వనముగా మారి నేడు చూపరులకు దర్శనమివ్వడం పలువురుకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అక్కడ పూర్తిగా మార్చబడిన ప్రదేశమేగాక అక్కడ ఉన్న వంగతోట, బంతిపూల తోట, టమాటా తోటతో పాటు పలువురిని ఆకర్షిస్తుంది. భర్త వేల్పుల రవికుమార్ మునుపు పాలకులు నిర్లక్ష్యం చేసిన ఈ చెత్త నుండి సంపద తయారీ కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి విశేషంగా కృషి చేసి రూపురేఖలు మార్చేయడం పై పలువురి ప్రశంసలు పొందుతున్నారు. బుధవారం పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో సుందరంగా తీర్చిదిద్దబడుతున్న చెత్త నుండి సంపద కేంద్రంలో పెంచుతున్న వంగ బంతి తోటను గురువారం ఉద్యోగుల బృందం పరిశీలించి గ్రామ అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఈ ఓ పి ఆర్ డి వీరబద్రరావు, కొనకంచి గ్రామపంచాయతీ కార్యదర్శి కొండలరావు, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బాడిస పాపారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ నలజాల గోపి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తెలుగు దేశంపార్టీ ప్రభుత్వ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీ రామ్ తాతయ్య అన్నారు. పెనుగంచిప్రోలు మండల పరిధిలోని తోటచర్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం మాజీ గ్రామ సర్పంచ్ వేముల సైదేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు అధ్యక్షతన" ఇదేం కర్మ రా ఈ రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ రామ్ తాతయ్య మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతుంటే ఆ పని చేయకపోగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై మరింత పనులు భారం, విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పాలనలో విద్యుత్ చార్జీలు రు.500 నుండి రు.600 వరకు రాగా ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రు.1000 నుండి రు.1500 వరకు వస్తుందన్నారు. అన్ని రంగాల్లో విఫలమై రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులను తొలగించడం చాలా దారుణం అన్నారు. జగన్ పాలనా వైఫల్యాలను వివరించారు. జగన్ పాలలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరన్నారు. టిడిపి పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయి అన్నారు చంద్రబాబు పాలన కోసం రాష్ట్ర ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. గ్రామ రైతులు, కొత్త పెన్షన్ దారులు తాము పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొని రాగా, వచ్చేది మన ప్రభుత్వమని, అప్పుడు మీ కోరికలన్నీ తీరుస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చింతల సీతారామయ్య, చుంచు రమేష్, మాదాల వీరబాబు, రఘుపతిరావు, అద్దంకి అప్పారావు, కుంటముక్కల నాని, వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో సత్తా చాటిన ఎమ్వీఆర్ విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఐబీటీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ కోర్సు చేస్తున్న 6 గురు విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించినట్లు యంవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగాధిపతి డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. బుధవారం గవర్నర్పేటలోని కళాశాల అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం సివిల్ బ్యాచ్ విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించడంతో పాటు సదరు కం పెనీలో ఏడాదికి రూ. 2 లక్షలకు పైగా వేతనం వారికి లభిస్తుందన్నారు. ఉద్యోగార్హత సాధించిన విద్యార్థులు కె. అజయ్, వి. వెంకట్, సిహెచ్ శంకరరెడ్డి, దీపిక రాణి, కె.మల్లిఖార్జున్, కె. చం దులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, కళాశాల చైర్మన్ ముత్తవరపు శ్రీనివాసబాబు అభినందించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం వల్లే కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. సమావేశంలో కళాశాల ఏవో రామకృష్ణ, టిఅండి అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనుల్లో ప్రగతిని చూపాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వారానికి రెండు వేల గృహ నిర్మాణాల ప్రారంభ లక్ష్యాలను నిర్థేశించుకుని పనుల ప్రగతిని చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆర్డీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, పంచాయతీరాజ్ హౌసింగ్ ఇఇలు, డీఇలు, ఏఇలతో వారం వారి లక్ష్యాల పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక గృహ ప్రవేశాల్లో భాగంగా జిల్లాలో స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుమారు 12 వేల గృహ నిర్మాణాల లక్ష్యాలను నిర్థేశించుకున్నామన్నారు. ఇప్పటికే 7 వేల గృహలకు పైగా పూర్తి చేశామని, వీటిలో తుది దశలోని రూఫ్ కాస్టింగ్, స్లాబ్ దశలో ఉన్న 5 వేల గృహలను మార్చి 22 ఉగాది నాటికి పూర్తి చేసే లక్ష్యంతో వారం వారిగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల లబ్దిదారులకు కేటాయించిన లే అవుట్లలో ప్రారంభించాల్సిన వెయ్యి గృహాలు, మండలాలు, మున్సిపల్ పరిధిలోని లే అవుట్లలో ప్రారంభించాల్సిన వెయ్యి గృహాలు, మొత్తంగా వారానికి రెండు వేల గృహ నిర్మాణాలను పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్థేశించుకోవాలన్నారు. రూఫ్కాస్టింగ్ దశలోని 2,800 గృహాలు, రూఫ్ లెవల్ స్థాయిలోని రెండు వేలు గృహాలను రానున్న మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు. వారానికి 500 రూఫ్ లెవల స్థాయిలోని నిర్మాణాలను రూఫ్ కాస్టింగ్ స్థాయిలోకి తీసుకురావాలన్నారు. ఇందుకు వారం వారి లక్ష్యంగా నిర్థేశించుకోవాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యాలలో ప్రగతి చూపని మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఇలతో కూడిన టీమ్ సభ్యులు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.

నాడు-నేడు కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న అదనపు తరగతి గదులు, కాంపౌడ్ వాల్స్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల నిర్మాణాలను వివిధ దశల్లో చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొదటి దశలో 341 పాఠశాలల్లో 8.11 కోట్లతో చేపట్టిన పనులు పూర్తి చేశామన్నారు. ఇదే స్ఫూర్తిని రెండవ దశలోను కొనసాగించాలని అధికారులకు సూచించారు. రెండవ దశలో 431 పాఠశాలల అభివృద్ధికి రూ.185.12 కోట్లు మంజూరు అయ్యాయని, వీటితో 96 ఉన్నత పాఠశాలలు, 69 ప్రాథమికోన్నత, 266 ప్రాథమిక పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టడం, త్రాగునీరు సౌకర్యం కల్పించడం, మధ్యాహ్నం భోజనానికి ప్రత్యేక షెడ్లు, మరుగుదొడ్లు నిర్మాణాలకు చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, పనుల ప్రగతిని అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో స్మశానవాటికలకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన జనాభా ఎక్కువ నివాసిత ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పత్రాల పంపిణీ పెండింగ్ లేకుండా పూర్తి చేసి ఇంకా పంపిణీ చేయాల్సిన పెండింగ్ పత్రాలపై అందుబాటులో లేని లబ్దిదారులకు సమాచారం అందించి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. లంక భూముల లీజు రెన్యూవల్ పూర్తి చేయాలని తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డీఆర్వో కే.మోహన్కుమార్, హౌసింగ్ డీఇ రవికాంత్, డీఇవో సీవీ.రేణుక, ఐసీడీసీ పీడీ జీ.ఉమాదేవి, డ్వామా పీడీ జే.సునీత, కలెక్టర్ కార్యాలయ భూ విభాగ సూపరిండెంట్ ఎం.దుర్గాప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.